Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | Thusday : 15.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | గురువారం : 15.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## సింధూ జలాలపై పునఃసమీక్షించండి

- భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి
- సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుంది
- ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉంది
- ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు.
- పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే

# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!



- ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా
- కోడిగుడ్ల ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానం
- మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానం
- గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం
- కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు
- పశు సంవర్థక శాఖ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హొటల్ మురళీ ఫార్చ్యూన్‌లో జరిగిన పశు - మిగతా3లో



# కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్

- తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు
- మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ.. మెస్సేజ్‌లు
- కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్‌తో సహా మెస్సేజ్‌లు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.. అలాంటి వారికి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు - మిగతా3లో



## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం

- కేంద్రమంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదు
- పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలి

# పోలీసుల తప్పులు.. శాఖకు తలనొప్పులు



- పలువురు పోలీసులు లంచాలు తీసుకుంటూ శాఖ పరువును బజారుకీడుస్తున్నా కొంతమంది
- పలుచోట్ల అధికారులు, సిబ్బంది అడ్డగోలు వసూళ్లు
- ఈ ఏడాది అనిశా నమోదు చేసిన 70 కేసుల్లో 14 పోలీసు శాఖవే

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

పలువురు పోలీసులు లంచాలు తీసుకుంటూ శాఖ పరువును బజారుకీడుస్తున్నారు. కొంతమంది చేస్తున్న తప్పులకు వేలాదిగా ఉన్న పోలీసులంతా తల వంచుకోవాల్సి వస్తోంది. సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులపై తాజాగా అనిశా కేసు నమోదు చేసిన ఉదంతం నేపథ్యంలో పోలీసుశాఖలో పెరిగిపోతున్న అడ్డగోలు వసూళ్ల బాగోతంపై చర్చ మొదలైంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటి వరకు అనిశా 70 కేసులు నమోదు చేయగా అందులో 14 పోలీసుశాఖవే. ఈ కేసుల్లో 19 మంది పోలీసులు అరెస్టయ్యారు. వారిలో హొంగార్డు నుంచి డీఎస్పీ వరకు ఉన్నారు. రూ.ఐదు వేల నుంచి రూ.25 లక్షల దాకా లంచం డిమాండు చేశారు. అనిశా సగటున ఐదు రోజులకు ఒకటి చొప్పున కేసులు నమోదు చేస్తోంది. పోలీసు శాఖలో క్షేత్ర స్థాయి పోస్టులకు డిమాండు ఎక్కువ. లంచాల వసూళ్లకు ఎక్కువ అవకాశం ఉన్న వాటిని మంచి ఆదాయం వచ్చే పోస్టులుగా వ్యవహరిస్తూ ఉంటారు. వాటి కోసం అత్యున్నత స్థాయిలో పైరవీలు ఉంటాయి. గతంలో నాయకులు సిఫార్సు లేఖలు ఇచ్చేవారు. విమర్శలు వెల్లువెత్తడంతో ఇప్పుడు లేఖలు తగ్గించి నోటిమాటగా చెబుతున్నారు. ఇలా వారు సిఫార్సు చేయాలంటే ఖర్చు పెట్టుకోవాల్సిందే. ఈ ఖర్చు ఎంత అన్నది ఆ పోస్టుపై ఆధారపడి ఉంటుంది. అయితే గతంలో కంటే పరిస్థితి కొంత మారినట్లు కనిపిస్తోంది. నాయకులు ఎవరు సిఫార్సు చేసినా సరే సంబంధిత పోలీసుల పూర్వాపరాలు విచారిస్తున్నారు. మరీ అభ్యంతరకరంగా ఉంటే ఆపేందుకు పైస్థాయిలో కనీసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన వారిలో ఒకరు రూ.25 లక్షలు ఖర్చుపెట్టి పోస్టింగ్ - మిగతా3లో



# తారకరాముడికే గులాబి పగ్గాలు

- ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది
- ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు
- పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే.. ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్‌దే
- కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు

## ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి ఒకటి. ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు.. తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాదు.. భారత రాష్ట్ర సమితి కి అధ్యక్షుడిగా కేసీఆర్ కొనసాగారు. అధికారం పోయిన తర్వాత కూడా ఆయన అదే స్థానంలోనే ఉన్నారు. ఇక ఆయన కుమారుడు కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే.. ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే. కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి పగ్గాలు కేటీఆర్ కు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కూడా ఎస్ అనే సమాధానమే చెబుతున్నారు. అయితే కెసిఆర్ కేటీఆర్ ను ఎప్పుడు పార్టీ ప్రెసిడెంట్ చేస్తారు? అనే ప్రశ్నకు మాత్రం ఇంతవరకు సమాధానం లభించడం లేదు. కేటీఆర్ ఒకవేళ పార్టీ ప్రెసిడెంట్ అయితే.. హరీష్ రావు పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే దీనిపై స్వయంగా హరీష్ రావే క్లారిటీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితిలో కేటీఆర్ కంటే సీనియర్ నాయకుడు హరీష్ రావు. కేటీఆర్ కంటే కూడా మొదటి నుంచి ఆయన ఉద్యమంలో ఉన్నారు. అయితే ఎప్పుడైతే కేటీఆర్ భారత రాష్ట్ర సమితిలో చేరారో.. అప్పట్నుంచి హరీష్ రావుకు సమాంతర నాయకుడిగా ఎదగడం మొదలుపెట్టారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కీలక శాఖలకు - మిగతా3లో

### రైతు సేవ కేంద్రాలలో అన్నదాత సుఖీభవ పథకానికి

# రైతుల పేర్లు వెరిఫై చేసుకోవాలి



**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే14:** కుప్పం నియోజకవర్గం గుడిపల్లిమండలం అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రాష్ట్ర స్థాయినుంచి భూమిఉన్న రైతుల వివరాలు వెరిఫికేషన్ చేయమని చెప్పడం జరిగింది. అందులో భాగంగా భూమి ఉన్న రైతులందరూ కూడా రైతు సేవా కేంద్రాలలో వాళ్ళ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, రేషన్ కార్డు, మొబైల్ తీసుకునేసి వెరిఫై చేసుకోవాల్సిందిగా కోరడమైనది, అదే విధంగా టాక్స్ పేచేసిన, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఉన్న, పెన్షన్ పొందుతున్న, రాజ్యాంగబద్ధ పదవులలో ఉన్న, డెత్ అయిఉన్న, వారిని అనర్హులుగా గుర్తించమని చెప్పడం జరిగింది, ఈ విధంగా భూమి ఉన్న వారందరినీ కూడా వెరిఫై చేసి పంపించిన తర్వాత రాష్ట్ర స్థాయిలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన విధి విధానాల ప్రకారం వెరిఫికేషన్ చేసి అర్హత ఉన్న లబ్ధిదారులను తిరిగి రైతు సేవా కేంద్రాలకి పంపించడం జరుగుతుంది. అప్పుడు అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా ఫేసియల్ ద్వారా ఈ కేవైసీ చేసుకోవాల్సిన అవసరంఉంది, కావున రైతులందరూ కూడా వారి పేర్లను వారికి సంబంధించిన రైతు సేవకేంద్రాలలో చెక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలియజేశారు.

### లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో

# బంగారుపాళ్యం విద్యార్థుల ఘనత

### జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ అభినందనలు



**బంగారుపాళ్యం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 14:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి ఖ్యాతిని పొందారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులు మరియు గణిత ఉపాధ్యాయుడు హెచ్. అరుణ శివప్రసాద్ కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని తమ రికార్డుల వివరాలను వివరించారు. తొమ్మిదవ తరగతిలో చదువుతున్న ఏ.లహరి జూ (పై) యొక్క మొదటి 1000 దశాంశాలను 4 నిమిషాలు 55 సెకండ్లలో ఉచ్చరించగా,పదవ తరగతి విద్యార్థి కె.పునీత్ సాయి1000 నుండి 2000 దశాంశాలను 7 నిమిషాలు31సెకం డ్లలో, 2001 నుండి 3000 దశాంశాలను 8 నిమిషాలు11 సెకండ్లలో చెప్పినాడు. అలాగే విద్యార్థిని రేవతి 3001 నుండి 3600 దశాంశాల వరకు 8 నిమిషాల్లో పేర్కొంది. వీరి ప్రతిభను గుర్తించిన లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, వీరి పేర్లను తమ రికార్డుల్లో నమోదు చేసింది. ఈ విజయానికి మెంటారుగా సేవలందించిన హెచ్. అరుణ శివప్రసాద్‌ని కూడా సంస్థ ప్రత్యేకంగా గౌరవించింది. కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఒకే పాఠశాల నుండి ఐదుగురి పేర్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం చిత్తూరు జిల్లాకే గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సంపంగి, భారతి, సంజీవి, పిల్లారప్ప, పాపుదేసి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జయంతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే14:** పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలో 2 హెల్పర్ పోస్ట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ఇంచార్జ్ సిడిపిఓ మల్లీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. రొంపిచెర్ల మండలం మోటు మల్లెల అంగన్వాడి కేంద్రం పరిధిలో హెల్పర్ పోస్ట్ కేటగిరి (ఓసి), సదుంమండలం యర్రతివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్ట్ కేటగిరి (ఎస్సీ) ఖాళీ గా ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు ఈనెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని కోరారు. వివరాలకు పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాల యంలో సంప్రదించాలని కోరారు.

# ప్రారంభమైన టిడిపి గ్రామ కమిటీల నియామకం





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 14:** చౌడేపల్లి మండలంలో పలు పంచాయతీలందు గ్రామ కమిటీలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని దిగువపల్లి కాగతి పంచాయతీల గ్రామ కమిటీలు నియామకాలు ఏకగ్రీవంగా జరిగాయి దిగువపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా భూషణం కాగతి పంచాయతీ అధ్యక్షుడిగా రాధాకృష్ణులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను నాయకులు కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు నూతనంగా ఎన్నికైన భూషణం రాధాకృష్ణులు ప్రసంగిస్తూత మ మీద నమ్మకంతో పంచాయతీల బాధ్యతలు అప్పగించిన పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గోవుల రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయకొండ సుబ్బు రెడ్డి సోము మనీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### చౌడేపల్లి మండలంలో మాజీ మంత్రి

# పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే14:** రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మండలంలో చింతమాకుల పల్లి పంచాయతీ బయపల్లి కాగతి పంచాయతీ ఎల్లంపల్లి రామచంద్రారెడ్డి, సదా నందరెడ్డి గృహాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పరిగి దొన గ్రామంలో బాబు గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్య క్షుడు నాగభూషణ్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ప్రసాదించే ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే సొంతం

**నారా లోకేష్ బాబు కృషితో త్వరలో రాష్ట్రానికి 91 పెద్ద పారిశ్రామిక కంపెనీలు...**

**వైసీపీ ప్రభుత్వంలో వైసిపి నాయకుల దౌర్జన్యాలతో ఉన్న పారిశ్రామిక కంపెనీలు కూడా తట్టా బుట్టా సర్దుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి..**

**గాజుల ఖాదర్ బాషా**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**కుప్పం పరిశీలకులు..**



**అన్నమయ్య జిల్లా, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే14:** రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషి భావితరాలకు పునాది అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. బుధవారం నాడు ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రానికి రూ.. 91, 839 కోట్ల పెట్టుబడులతో 91 ఐటీ ఎలక్ట్రానిక్ కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నారా లోకేష్ బాబు కృషి వల్ల 91 సంస్థల ద్వారా 141407 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని దీనివల్ల ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగకుండా వాట్సాప్‌లోనే రెవిన్యూ అధికారుల చుట్టూ తిరగకుండా మున్సిపల్ శాఖ సర్టిఫికెట్లు అయితేనేమి ప్రభుత్వ పరంగా సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారానే తీసుకునే సులభమైన పద్ధతిలో తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు ఒకపక్క ఆంధ్ర ప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అమరావతిని తొందరగా నిర్మించేందుకు రాత్రింబగళ్లు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని తెలిపారు. తద్వారా 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించే కల్పవల్లి అమరావతి అని పేర్కొన్నారు 26 జిల్లాల సంపద కేంద్రంకూడా మన అమరావతి అని చెప్పారు. ప్రతిఆంధ్రుడు గర్వించే అద్భుతమైన నగరం అమరావతి చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలతో పరిశ్రమలు రాష్ట్రంనుండి వెళ్లి పోయాయని రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసారని ముఖ్యంగా యువతకు జీవనోపాధి లేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు. ఈరోజు రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,పై ఎంతో నమ్మకం ఉన్నదని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నారా లోకేష్ బాబు ఎంతో కృషి చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ ఇర్షాద్ రోఫా నరసిం హనాయుడు జయరాం రెడ్డి షరీఫ్ హైదర్ రఫీ అమీర్ భాష శీను తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతరపై జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు పరిశీలన







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 14:** కుప్పంలో ప్రతిసంవత్సరం అంగరంగ వైభవంగా జరుగుతున్న గంగమ్మ జాతరకు సంబంధించిన ప్రాంతాలను జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపిఎస్ ఆలయ అధికారులు, కుప్పం డి.ఎస్పీ పార్థసారధి గారితో కలిసి దేవాలయం, అగ్నిగుండం, బలిపీటం, ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్న ప్రాంతాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి ఏటా కుప్పంలో గంగమ్మ జాతర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సం.కూడా జాతరకు తగిన పోలీస్ సిబ్బందితో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని మరియు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తామని తెలిపారు. పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృం దాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతామని, అలాగే జాతర సందర్భంగా వచ్చే భక్తులకు మంచినీరు, వైద్యం సహాయ కేంద్రాలు, శౌచాలయాలు వంటి మౌలిక సదుపాయా లను స్థానిక అధికారుల సమన్వయంతో కల్పిస్తామని తెలి పారు. ఎవరైనా బాలల్ని కోల్పోతే లేదా ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. జాతర ప్రాంతమంతటా సీసీ కెమెరాలు అమర్చి మానిటరింగ్ కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తామని, డ్రోన్ కెమెరాలతో గగనతల నుండి కూడా నిఘాకొనసాగుతుందని అన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది 24 గంటల పాటు విధుల్లో నిబద్ధంగా పనిచేస్తారని తెలిపారు. జాతర సమయంలో ఎటువంటి చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాతర సజావుగా జరిగేల సహకరించా లని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య,రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఆలయ చైర్మన్ రవిచంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్బముగా ముఖ్యమంత్రి నివాసం, పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపిఎస్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 14:** ఈ నెల 25వ తేదీన తన సొంత ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడానికి కుప్పానికి విచ్చేయనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భముగా ముఖ్యమంత్రి నివాసం, పరిసర ప్రాంతాలను జిల్లాఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపిఎస్ పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి రాక సంద ర్భంగా ప్రజా సమూహం ఎక్కు వగా కేంద్రీ కృతం అయ్యే ప్రాంతాలు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ, ఎంబులెన్స్‌లు తదితర సౌకర్యాలను ఎస్పీ సమీక్షించారు. పర్యటనకు భద్రత కల్పించాల్సిన అధికారులు, పోలీసు బలగాలకు అవసరమైన దిశానిర్దేశం అందజేశారు. స్థానిక పోలీస్ అధికారులు, ఇంటె లిజెన్స్ విభాగం,స్పెషల్ బ్రాంచ్ బలగాలతో కలిసి సమన్వ యంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్య టన సజావుగా, నిరుపదంగా సాగేందుకు అన్ని చర్యలు తీసు కుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ పార్థసారధి, కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత సైనిక దళాలకు సంఘీభావంగా శ్రీసిటీలో రక్తదాన శిబిరం విశేష స్పందన





**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే14:** భారత సైనిక దళాలకు సంఘీభావంగా బుధవారం శ్రీసిటీలో నిర్వహించిన రక్తదాన శిబిరంకు విశేష స్పందన వచ్చింది. శ్రీసిటీ ఫౌండేషన్, తిరుపతి ఎన్‌టిఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన శిబిరంను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. సాయంత్రం 3.30 సాగిన శిబిరంలో టి హెచ్ కె, యెక్సలెంట్ ఫార్మా, రాక్ వర్త్, ఈ-ప్యాక్, బ్రేక్స్ ఇండియా, బాంబే కోటింగ్, డైకి అల్యూమినియం, అల్సటాం, డైకిన్, కొబెల్కో, డానీలి, నోవా ఎయిర్, కింబర్లీ క్లార్క్, స్టేషన్‌ఎస్‌తో పాటు మరికొన్ని పరిశ్రమల ఉద్యోగులు, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది సహా 320 మంది రక్తదానం చేశారు. మనదేశ సమగ్రతను చాటి చెబుతూ, సైనిక దళాలకు మద్దతుగా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ అయిన రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు ముందుకొచ్చిన రక్త దాతలకు, వివిధ కంపెనీల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ బృహత్తర కార్యక్రమంలో తమతో భాగస్వామ్యులైన ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు అభినందనలు తెలిపారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ వై.రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఎన్‌టిఆర్ ట్రస్ట్ పీఆర్వో రవి తదితరులు పాల్గొని, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!

-మొదటిపేజీ తరువాయి



సంవర్థక శాఖ -టెక్ ఏఐ 2.0 కాన్క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎఫ్ఎస్‌టీ(గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు. భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శుభ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014%-%15లో ఎ ఈక్క రూ.43,127 కోట్లు ఉండగా....2018%-%2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం. 2014%-%19 మధ్య ఇఅఎఖ21 శాతం ఉండగా2019%-%24 మధ్య ఈ వద్ధి 11 శాతానికి తగ్గింది. 2024%-%25లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్ర ఎ ఈక్కలో ఇది 11.23 శాతం. 2025%-%26 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతో పాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళ్లుతున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.

### నేను నిత్య విద్యార్థిని..

నేనేప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చుకున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపు దిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# మెడికల్ కాలేజీలకు రేటింగ్

**హైదరబాద్ :** దేశంలోని మెడికల్ కాలేజీల ర్యాంకింగ్స్ కోసం ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేదు. కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ర్యాం కింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) చేసే సర్వేనే ఇన్నాళ్లు దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రామాణిక రేటింగ్, ర్యాంకింగ్‌గా ఉంటూ వస్తోంది. అయితే ఇటీవల ఈ ర్యాంకింగ్ విధానంపైనా పలువురు పెదవివిరుస్తున్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాం కింగ్స్ అంత సమగ్రంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పలు ప్రైవేట్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ విధానంపై సర్వే చేసే ప్రొఫెసర్లను మేనేజ్ చేస్తూ స్థాయి లేకపోయినా అత్యుత్తమ ర్యాంకింగ్స్ ఉన్నట్లుగా చూయించుకుంటున్నాయనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ యూనివర్సిటీ ఇదే పంథా అనుసరిస్తూ ర్యాంకింగ్స్ నిర్ధారించేందుకు వచ్చే ప్రొఫెసర్లకు లంచాలు ఇస్తూ సీబీఐకి దొరికిపోయిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎన్ఐఆర్ఎఫ్ ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తప్పనిసరి కాదు..ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తప్పనిసరి అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇందులో పాల్గొనాలనే నిబంధన లేదు. అందుకే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ సిస్టంకు దూరంగా కూడా ఉంటున్నాయి. రాష్ట్రం నుంచి ఈ ర్యాంకింగ్ వ్యవస్థలోకి కేవలం 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలు మాత్రమే పాల్గొనగా అందులో ఒక్క కాలే జీ కూడా టాప్ 100ర్యాంకింగ్స్‌లో లేదు. ఉస్మానియా మెడికల్ కాలేజీ మాత్రమే దేశంలో 48వ ర్యాంకులో నిలిచి సత్తాచాటింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెడికల్ కాలేజీలకు సరిపోయే విధంగా లేవని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) భావిస్తోంది. దీనికి తోడు కచ్చితంగా ప్రతీ మెడికల్ కాలేజీ కూడా తమ కాలేజీ ర్యాంకింగ్ విధానాన్ని అందరికీ తెలిపేందుకు ఈ సర్వేలో పాల్గొనాలనే నిబంధన ప్రవేశపెట్టడం ద్వారా మెరుగైన వైద్యవిద్యకు అవకా శం ఏర్పడుతుంది. థర్డ్ పార్టీ సర్వే వల్ల డొల్ల కాలేజీలను గురించి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. వైద్యవి ద్యను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య విద్యార్థులు తమ




ర్యాంకును బట్టి మరింత మెరుగైన కాలేజీని ఎంపిక చేసుకునేందుకుగాను అత్యుత్తమ ర్యాంకింగ్, రేటింగ్ ఇచ్చేందుకు గాను థర్డ్ పార్టీ విధానాన్ని అత్యంత కచ్చితత్వంతో అమలులోకి తీసుకొచ్చేందుకు ఎన్ఎంసీ నిర్ణయించింది. ఇందుకుగాను 11 ప్రమాణాలు, 78 నిబంధనలతో ర్యాంకింగ్ సిస్టం అభివృద్ధి చేసేం దుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన గుర్తింపు, ర్యాంకింగ్, రేటింగ్స్ కోసం విధివిధానాలపై ప్రజాభిప్రాయాన్ని సైతం ఎన్ఎంసీ కోరుతోంది. ఎన్ఎంసీ, కర్రికులం అమలు, క్లినికల్ ఎక్స్‌పోజర్, క్లినికల్ ఫెసిలిటీస్, ఇంటర్న్‌షిప్, సౌకర్యాలు, మానవవనరులు, నీట్ యూజీ, పీజీ ఎంట్రన్స్‌లో విద్యార్థుల ర్యాంకింగ్స్, తదితర అంశాలను థర్డ్ పార్టీ బృందం సర్వే చేసి నిర్ధారించుకుంటుంది. సామర్థ్య ఆధారిత పాఠ్యాంశాల అమలును పరిశీలించి కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ అనుభవాలను ఎలా సమన్వయం చేస్తున్నారో కూడా అంచనా వేస్తారు. ప్రీ క్లినికల్, పారా క్లినికల్, క్లినికల్ సబ్జెక్టుల మధ్య సమన్వయం ఎలా ఉందో కూడా ఈ థర్డ్ పార్టీ సర్వేలో తేలుతుంది. కళాశాలల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీ రివై జ్డ్ బేసిక్ వర్క్‌షాప్ (ఆర్‌బీసీడబ్ల్యూ)లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో లేదో కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఎన్ని ఒప్పందాలు చేసుకు న్నారనే అంశాలకు వెయిటేజీ ఉంటుంది. ఓపీ హాజరు, మైనర్ సర్జరీలు, ల్యాబ్ టెస్టులు, రోజువారీ రోగుల రాక, ఎమర్జెన్సీ వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు, తగినంత టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు ఉన్నాయో లేవో కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఈ ముసాయిదాపై సలహాలు, సూచనలు, అభిప్రాయా లను 21రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఎన్ఎంసీ కోరుతోంది. మెడికల్ అసె స్మెంట్ బోర్డు (ఎంఏఆర్‌బీ), క్వాలిటీ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) మధ్య ఇప్పటికే థర్డ్ పార్టీ రేటింగ్స్ వ్యవస్థ కోసం ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 11 విభిన్న ప్ర మాణాలు, 92 నిబంధనలపై సర్వే నిర్వహించనున్నారు. వైద్య విద్య ప్రమా ణాలు మరింతగా పెంచాలని ఎన్ఎంసీ కో రుకుంటోంది. సరైన రేటింగ్స్ ఉండే కాలేజీలను విద్యార్థులు ఎంచుకునేందుకు అవకా శం లభిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.

# సరస్వతి పుష్కరాలకు స్పెషల్ బస్సులు

**హైదరాబాద్ :** సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఖఉఆఖీఅ యాజమాన్యం నిర్ణయించింది. ఏబూ, ఓఉబూ, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్ ని సంప్రదించండి. పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక ఖీఅ బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## మూడేళ్లలోనే కాళేశ్వరం కూలింది.

-మొదటిపేజీ తరువాయి

నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్..

-మొదటిపేజీ తరువాయి

అందరికీ.. మెస్సెజ్‌లు కూడా పంపించింది.. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని.. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుంచి మే కోటా బియ్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్ తో సహా మెస్సెజ్ లు వచ్చాయని.. వారు స్టేటస్ ను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే.. దరఖాస్తు చేసుకున్న వారు మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఆధారంగా స్టేటస్ ను చెక్ చేసుకోవచ్చు.. అయితే.. లబ్ధిదారులు రేషన్ కార్డు నెంబర్ ప్రకారంతో అధికారిక వెబ్‌సైట్‌లో తమ కార్డును నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.. దీనిలో కార్డులోని కుటుంబసభ్యుల పూర్తి వివరాలు కనిపిస్తాయి.. అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ అయిన తర్వాత.. రిఫరెన్స్ నెంబర్ లేదా కొత్త లేదా పాత రేషన్ కార్డు నెంబర్ ను ఎంటర్ చేయాలి.. ఆ తర్వాత మీ జిల్లా పేరును సెలెక్ట్ చేసుకోవాలి.. ఆ తర్వాత సెర్చ్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి.. ఇదిలాఉంటే.. రేషన్ కార్డు స్థితి తెలియకపోతే.. దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల ఆఫీసుల్లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు.
అంతేకాకుండా ఏళ్లుగా రేషన్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం ఎదురు చూస్తున్న వారికి కూడా కీలక అప్డేట్ ఇచ్చింది.. చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ప్రకారం.. పేర్లను కూడా యాడ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికోసం కూడా పైన ఇచ్చిన లింకును క్లిక్ చేయండి.. దీనిలో పాత రేషన్ కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా, కార్డులోని సభ్యుల జాబితాను చూడవచ్చు.. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. కాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన, గ్రామ సభలు, కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఎక్కడ రేషన్ కార్డు ఉన్నా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా లబ్ధిదారులకు రేషన్ సరకులు అందుతాయి.

## పోలీసుల తప్పులు.. శాఖకు తలనొప్పులు

-మొదటిపేజీ తరువాయి

తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. రాగానే అంతకు అంత వసూలు చేయాలన్న తొందర్లో అనిశాకు దొరికాడు. పోస్టింగ్ కోసం పెట్టిన ఖర్చుతోపాటు తర్వాతి పోస్టింగ్ కోసం అయ్యే ఖర్చు కూడా అవకాశం ఉన్నప్పుడే సంపాదించుకోవాలని అక్రమాలకు తెగపడుతున్నారు.

### ఎన్నెన్ని ఉదంతాలో...

మీర్‌దొడ్డి పోలీస్‌స్టేషన్లో పనిచేసే సంతోష్‌కుమార్ అనే హెూంగార్డు రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వాహనాన్ని వదిలేసేందుకు రూ.10వేలు లంచం తీసుకుంటూ దొరికాడు. కోరుట్ల పోలీస్‌స్టేషన్లో పనిచేసే ఎస్సై శంకర్ నిందితునికి నోటీసు ఇవ్వడంతో సరిపెట్టేందుకు రూ.5వేలు లంచం అడిగి పట్టుబడ్డాడు. పట్టుకున్న మొరం లారీని వదిలేసేందుకు భద్రాచలం సీఐ రమేష్, కానిస్టేబుల్ రామారావు రూ.20వేలు లంచం తీసుకుంటూ దొరికారు. కేసు దర్యాప్తు పూర్తయిన తర్వాత న్యాయస్థానంలో దాఖలు చేసే అభియోగపత్రంలో అభియోగాల తీవ్రత తగ్గించేందుకు రూ.40వేలు లంచం తీసుకుంటూ మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు శివ, నర్సింహులు అనిశాకు పట్టుబడ్డారు. స్కానింగ్ కేంద్రంపై నమోదయిన కేసులో అరెస్టు చేయకుండా, నోటీసుతో సరిపెట్టేందుకు రూ.25 లక్షలు డిమాండు చేశారని, దాన్ని రూ.16 లక్షలకు బేరమాడారని తాజాగా సూర్యాపేట డీఎస్పీ చంద్రశేఖర్, సీఐ వీర రాఘవులపై ఏసీబీ కేసు నమోదు చేసింది.

## తారకరాముడికే గులాబీ పగ్గాలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రిగారి పని చేశారు. ఒకరకంగా షాడో ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రచారం కూడా జరిగింది. అయితే అప్పట్లో అనేక సందర్భాల్లో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయని.. హరీష్ రావు వేరు కుంపటి పెడుతున్నారని ఆరోపణలు వినిపించాయి. అయితే దానిని హరీష్ రావు నిర్ద్వంద్వంగా కొట్టి పారేశారు. అయితే ఇప్పుడు మరోసారి హరీష్ రావు విలేకరులకు ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.." కెసిఆర్ పార్టీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఇబ్బంది లేదు. కేటీఆర్ ను అధ్యక్షుడిని చేస్తే నాకు వచ్చిన నష్టం లేదు. కెసిఆర్ మాటే నాకు శిరోధార్యం. పార్టీలో ఆయన ఎలాంటి పని చేయమన్నా నేను చేస్తాను. పార్టీలో విభేదాలు ఉన్నాయనేది అబద్ధం. ఇలాంటి ప్రచారం ఎప్పటినుంచో సాగుతోంది. ఇలాంటి ప్రచారాలను చూసుకుంటూనే అధికారంలోకి వచ్చాం. ఏకంగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించాం. ఇలాంటి వాటిని వినడం మాకు కొత్త కాదు. పార్టీ మొత్తానికి కెసిఆర్ బాస్. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పని చేయడానికి నేను సిద్ధమని" హరీష్ రావు స్పష్టం చేశారు. మొత్తంగా ఆయన పార్టీలో విభేదాలు లేవని స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ జరగాల్సిన ప్రచారం జరుగుతూనే ఉంది.

# గిరిబాబు మృతి

## తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**కార్వేటి నగరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే14:**
తెలుగుదేశం పార్టీ కార్యకర్త గిరిబాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగర్ మండలం కోటరేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గిరి బాబు మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ సంఘటన తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గిరిబాబు కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా ఓదార్చారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందుబాటులో లేని కారణంగా ఎమ్మెల్యే సోదరుడు రాజా గిరిబాబు మృతదేహానికి నివాళులర్పించరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరు రాజా ద్వారా గిరిబాబు కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే గిరి బాబు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అలాగే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అండగా ఉంటారని గిరి బాబు కుటుంబానికి భరోసా కల్పించారు.


## బిజినెస్

### కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఖజానాను ఖాళీ చేసే పనిలో మోడీ సర్కార్ పడినట్లు తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను కేంద్రానికి ఏకంగా రూ. 2.25 లక్షల కోట్ల నుంచి రూ. 2.75 లక్షల కోట్లు డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ సిద్ధం అవుతోందని టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. ఈ భారీ డివిడెండ్‌ను ప్రస్తుత నెలలోనే ప్రకటించనుందని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది రూ. 2.10 లక్షల కోట్ల డివిడెండ్ అందించింది. ఈసారి దానిని మరింత పెంచనుందనే అంచనాలు వెలుపడుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోతుంది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డ్ స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలున్నాయి. కాగా.. 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య రికార్డ్ స్థాయిలో 371.6 బిలియన్ డాలర్లను విక్రయించిందని అంచనా. పెద్ద ఎత్తున నగదు లభ్యత కార్యకలాపాలు చేపట్టింది. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

### త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే!



ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుం ది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కియా క్లావిస్ ఈవీ: కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9: భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.
మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ : మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# భారతీయుల దెబ్బకు టర్కీ అజర్‌బైజాన్ విలవిల!

"చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. "చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ




చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీశీఎఖ్ఘబతీఎవఎ అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.
ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హోమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ. 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

## రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడుతున్నారా..?




భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హోలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.
రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు. రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది.

## స్పోర్ట్స్

# భారత్‌లో వరల్డ్ కప్.. ఐఎల్‌టీ20 షెడ్యూల్ మార్పు!

ఐపీఎల్ జూన్ 3న ముగియనున్న నేపథ్యంలో మరో పొట్టి క్రికెట్ యుద్ధానికి తెరలేవనుంది. డిసెంబర్ 2న ఇంటర్నేషనల్ టీ20 నాలుగో సీజన్ షురూ కానుంది. అయితే.. ఆనవాయితీ ప్రకారం ప్రతిసారి జనవరి – ఫిబ్రవరి మధ్యలో టోర్నీ జరిగేది. కానీ, ఈసారి టీ20 వరల్డ్ కప్ ఉన్నందున షెడ్యూల్‌ను మార్చాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. డిసెంబర్ 2న యునైటెట్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ దినోత్సవం. యావత్ అరబ్ ప్రజానీకానికి పండుగ రోజైన ఆ తేదీని పునస్కరించుకొని లీగ్‌ను ప్రారంభించనున్నట్టు బుధవారం ఐఎల్‌టీ20 ఛైర్మన్ వెల్లడించాడు. 'వచ్చే ఏడాది ఆరంభంలో టీ20 వరల్డ్ కప్ ఉంది. అందుకే ఐఎల్‌టీ20 నాలుగో సీజన్ షెడ్యూల్‌ను ముందుకు మార్చాం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ దినోత్సవమైన డిసెంబర్ 2న ఐఎల్‌టీ20 నాలుగో సీజన్ ప్రారంభం కానుంది. అరబ్ క్యాలెండర్‌లో ఇవి మాకు చాలా ముఖ్యమైన రోజులు. వచ్చే ఏడాది జనవరి 4 వరకూ లీగ్ జరుగనుంది' అని ఐఎల్‌టీ ఛైర్మన్ డేవిడ్ వైట్(%ఖుఙఱఁ ఔస్త్రఱవ%) వివరించాడు. వచ్చే ఏడాది జరుగనున్న పురుషుల టీ20 వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే.




**మూడు సీజన్లలో..**
గత సీజన్‌లో దుబాయ్ క్యాపిటల్స్ విజేతగా నిలిచింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో డెజర్ట్ వైపర్స్‌ను ఓడించి ట్రోఫీని కొల్లగొట్టింది. ఆరంభ ఎడిషన్ 2023లో గల్ఫ్ జెయింట్స్ ఛాంపియన్‌గా అవతరించింది. రెండో సీజన్‌లో ఆద్యంతం అదరగొట్టిన ఎంఐ ఎమిరేట్స్ టైటిల్‌ను ముద్దాడింది.

## టెస్టు హీరోకు ఐసీసీ అవార్డు.. విజేతగా స్కాట్లాండ్ కెప్టెన్!

ప్రతిష్ఠాత్మక ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డులను యువ క్రికెటర్లు గెలుచుకున్నారు. ఏప్రిల్ నెలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్ అవార్డుకు ఎంపికయ్యాడు. తద్వారా ఈ మెడల్ సాధించిన మూడో బంగ్లాదేశ్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడీ యంగ్‌స్టర్. మహిళల విభాగంలో స్కాట్లాండ్ కెప్టెన్ క్యాథరీన్ బ్రైస విజేతగా నిలిచిందని ఐసీసీ బుధవారం వెల్లడించింది.స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన టెస్టు సిరీస్‌లో మిరాజ్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నాడు. తొలి టెస్టులో అనూహ్య ఓటమి నుంచి తేరుకొని.. పర్యాటక జట్టును మట్టికరిపించడంలో మిరాజ్ కీలక పాత్ర పోషించాడు. విధ్వంసక సెంచరీకి తోడు 5 వికెట్లు తీసినందుకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ వఅవార్డు రేసులో నిలిచాడు. పేసర్ బ్లెస్సింగ్ ముజరబని(జింబాబ్వే), న్యూజిలాండ్ ఆటగాడు బెన్ సియర్స్‌ల కంటే అత్యధిక ఓట్లతో విజేతగా నిలిచాడు. మిరాజ్ కంటే ముందు బంగ్లా ఆటగాళ్లలో షకీబుల్ హసన్ ముష్ఫికర్ రహీంలు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకున్నారు. 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ఏ క్రికెటర్‌కు అయినా ఐసీసీ అవార్డు గుర్తింపునిస్తుంది. ఓటింగ్ ఆధారంగా నాకు ఈ మెడల్ రావడం నాకెంతో సంతృప్తిని ఇస్తోంది' అని మిరాజ్ సంబురంగా చెప్పాడు. మహిళల విభాగంలో స్కాట్లాండ్ కెప్టెన్ క్యాథరిన్ బ్రసె



అవార్డుకు ఎంపికైంది. మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2025లో బ్యాటుతో, బంతితో రాణించింది. తమ జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించింది. క్యాథరీన్ 5 ఇన్నింగ్స్‌ల్లో 73.25 సగటుతో 293 రన్స్ చేసింది. 'ఐసీసీ అవార్డు గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకెంతో ప్రత్యేకం. ఉత్తమ క్రికెటర్లు అయిన ఫాతిమా సనా, హేలీ మాథ్యూస్‌లను వెనక్కి నెట్టి ఈ అవార్డు అందుకోవడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది' అని క్యాథరిన్ తెలిపింది.

### వారిద్దరూ లెజెండరీ క్రికెటర్లు.. 50 ఏళ్ల వరకు ఆడాల్సింది: యువీ తండ్రి



భారత టెస్టు క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి శకం ముగిసిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనకు ముందు వీరిద్దరూ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చారు. తొలుత రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలకగా..అతడి బాటలోనే కోహ్లి సైతం నడిచాడు. ఇంగ్లండ్ పర్యటనకు వరకు కొనసాగాలని కోహ్లిని బీసీసీఐ సూచించినప్పటికి కింగ్ మాత్రం తన మనసును మార్చుకోలేదు. ఈ క్రమంలో భారత క్రికెట్‌కు అందించిన సేవలకు గాను రోహిత్, కోహ్లిలపై మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి మాజీ క్రికెటర్, టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ చేరాడు. రోహిత్, కోహ్లి ఇద్దరూ గొప్ప ఆటగాళ్లు అని యోగరాజ్ కొనియాడాడు. కాగా రో –కో ద్వయం రిటైర్మెంట్ ప్రకటించడంతో యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టను ఇంగ్లండ్ టూర్‌కు వెళ్లనుంది. ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ మే 23న ప్రకటించే అవకాశముంది. భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. "విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు అద్భుతమైన ఆటగాళ్లు. ఈ లెజెండ్స్ రిటైర్మెంట్ ప్రకటించడం భారత క్రికెట్‌కు నిజంగా గట్టి ఎదురుదెబ్బే అవుతోంది. సరిగ్గా ఇదే పరిస్థితి 2011లో? కూడా నెలకొంది. ఆ ఏడాది చాలా మంది స్టార్ ప్లేయర్లు రిటైర్ అవ్వడం, మరి కొంత మందిని సెలక్టర్లు పక్కన పెట్టడం వంటి చేశారు. ఆ సమయంలో భారత క్రికెట్ ఒడిదుడుకులను ఎదుర్కొంది. అయితే ప్రతీ ఒక్క ప్లేయర్ ఏదో ఒక సమయంలో రిటైర్ అవ్వక తప్పదు. కానీ రోహిత్, కోహ్లి మాత్రం కాస్త తొందరపడ్డారనే అన్పిస్తోంది. ఇంకా చాలా క్రికెట్ ఆడే సత్తా వారిలో ఉంది. యువ ఆటగాళ్లకు అవకాశమిచ్చేందుకు వారిద్దరూ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. వీరిద్దరూ రిటైర్ అవ్వడంతో భారత జట్టులో మొత్తం యువ ఆటగాళ్లే ఉన్నారు. అనుభవం లేని ఆటగాళ్లతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తే అది కఠిన సవాలే అవుతుంది. ఇంగ్లండ్ వంటి కండీషన్స్‌లో రాణించడం అంత సులువు కాదు. కోహ్లి, రోహిత్ వంటి గొప్ప ఆటగాళ్లు కనీసం 50 ఏళ్ల వరకు అయినా ఆడాలి. వారి నిర్ణయంతో నేను ఆశ్చర్యపోయాను. యువ ఆటగాళ్లను గైడ్ చేసేందుకు అనుభవం ఉన్న ఆటగాళ్లు లేకుండా అయిపోయారని" ఏఎన్ఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగరాజ్ పేర్కొన్నాడు.